క్లుప్తంగా

కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి



చిట్యాల : బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని చైన్‌పాక గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి గడప వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మార్నెళ్ల దేవేందర్, బీఆర్ఎస్ మండల, గ్రామశాఖ నాయకులు పాల్గొన్నారు.

క్షేత్ర సందర్శన



టేకుమట్ల : మండలంలోని అంకుషాపూర్‌లో బొల్లు సరోత్తంరెడ్డి సాగు చేస్తున్న పత్తి పంటను బుధవారం కంపెనీ ప్రతినిధులు, రైతులు క్షేత్ర సందర్శన చేశారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

14 వరకు ఫీజు చెల్లించాలి

వాజేడు : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫీజును నవంబర్ 14 వరకు చెల్లించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ తెలిపారు. 75 శాతం హాజరు కలిగిన విద్యార్థులు మాత్రమే సంబంధిత ఉపన్యాసకులకు ఫీజును చెల్లించాలన్నారు. నవంబర్ 10వ తేదీలోగా ఉపకార వేతనాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రాజ్యాధికారమే లక్ష్యం

ఏటూరునాగారం : తెలంగాణ ప్రజాసేన ములుగు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏటూరునాగారం గ్రామానికి చెందిన కొప్పుల సరిత అలియాస్ రాజక్కను ప్రకటించినట్లు తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేశ్‌వర్మ తెలిపారు. అప్పటి పీపుల్స్ వార్‌లో కమాండర్‌గా పనిచేసిన సరిత ప్రజాయుద్ధంతో అడుగుపెట్టింది. కొప్పుల సరితకు తెలంగాణ ప్రజా సేన పూర్తి మద్దతు తెలుపుతుందని రాజక్కను గెలిపించుకోవడానికి ప్రజాసేన కార్యకర్తలు కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రజాసేన బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో బహుజనుల బలం నిరూపించుకునేందుకు రాష్ట్రంలో 20స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు.

బయ్యారం వాసికి డాక్టరేట్



వెంకటేశ్వర్లు

బయ్యారం: బయ్యారం మండల కేంద్రానికి చెందిన మబ్బు వెంకటేశ్వర్లు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందాడు.

వేంకటేశ్వరస్వామికి శావలు



గార్ల: వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం భక్తులు స్వామిని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి భక్తులు దేవాలయం చుట్టూర ఘనంగా శావలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు రామస్వామి, వెంకన్నచార్యులు, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ దంపతులు బూడిద రాణి అరుణ్‌గౌడ్, ఎస్‌బీఐ మేనేజర్ దిలీప్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించాలి

నెహ్రూసెంటర్: కార్మిక వ్యతిరేక పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ ప్రచారం

● ఇంటింటా తిరుగుతూ ఓట్ల అభ్యర్థన

కాటారం : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటా పోటీగా ప్రచారాలు కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు తరఫున గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీ స్కీం కార్డులను ఇంటింటా అందజేస్తు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబు తరఫున ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, జోడు శ్రీనివాస్, భూపెల్లి రాజు, ముక్తి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు కుంభం స్వప్న, ఆంగోత్ సుగుణ, సుజాత, కొట్టె శ్రీహరి, లచ్చిరెడ్డి, మాధవరెడ్డి, తిరుపతిరెడ్డి, రఘురాం, రాజేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

మల్హర్ : మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. మంథని గడ్డపై గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు చంద్రకళ, సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పోట్ల రాజమ్మ, గ్రామశాఖ అధ్యక్షుడు పులిగంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో ముస్లిం వాడల్లో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాల్మన్‌కు ముస్లిం నాయకులు దట్టి కట్టి బీఆర్ఎస్ గెలుపునకు కట్టుబడి ఉంటామని తెలిపారు. యూత్ అధ్యక్షుడు అలీం, రాకేష్, ఉపాధ్యక్షుడు రామయ్య, మహిళ నాయకురాలు కేదారి గీతబాయి, నాయకులు పెండ్యాల మనోహర్, అన్కారి ప్రకాశ్, కాళేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ కృష్ణమూర్తి, అన్కారి ప్రభాకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌పల్లిలో జెడ్పీటీసీ..

మొగుళ్లపల్లి : మండలంలోని గణేష్‌పల్లి గ్రామంలో బుధవారం జెడ్పీటీసీ జోరుక సదయ్య ఆధ్వర్యంలో గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. దళిత బంధు, షాదీముబారక్, కల్యాణ లక్ష్మి, బీసీ బంధు, రైతుబంధు, గృహలక్ష్మి తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డిని మళ్లీ ఓటు వేసి గెలిపించాలన్నారు. రానున్న రోజుల్లో భావితరాలకు బాటలు వేయాలంటే బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ తిప్పారపు యుగేంధర్, మంద సంజీవరెడ్డి, జట్ల భద్రయ్య, మెరుగు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



మద్దులపల్లిలో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ శ్రేణులు



మొగుళ్లపల్లి: గణేష్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మహదేవపూర్: ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తున్న నాయకులు



కాటారంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

రేగొండ (కొత్తపల్లిగోరి) : అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. బుధవారం కొడవటంచ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మండలంలోని గూడెపల్లి, దుంపిల్లపల్లి, భాగిర్థిపేట కొత్తపల్లిగోరి మండలంలోని గాంధీనగర్, నిజాంపల్లి, కొత్తపల్లిగోరి గ్రామాల్లో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి కీర్తిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నిషిధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రసాద్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు, నాయకులు తిరుపతి, రాంబాబు, రాజు, అనిల్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కీర్తిరెడ్డి

'యుద్ధభేరి'ని విజయవంతం చేయండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కొమురయ్య, తదితరులు

చిట్యాల : ఈ నెల 5న హైదరాబాద్‌లో జరిగే మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ కోరారు. ఈ సందర్భంగా బుధవారం మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో మాదిగల యుద్ధభేరి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొమురయ్య హాజరై మాట్లాడు తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగ, మాదిగ ఉప కులాల ఓట్లతో గద్దెనెక్కి మరోసారి మోసం చేయాలని చూస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో జరిగే మహాసభకు మాదిగలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు శాస్త్రుల తిరుపతి, ఎలుకటి రాజయ్య, గుర్రపు రాజేందర్, సాంబయ్య, అరెపల్లి సారయ్య, మొగిలి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం



టేకుమట్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

టేకుమట్ల : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోతో ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సంగి రవి, ఆది రఘు, పాలాల సరోత్తంరెడ్డి, గందం సారయ్య, ఉమేందర్‌రావు, చదువు మధుర మహేందర్ రెడ్డి, మారం లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సట్ల రవి, ఆకునూరి తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల్లో చేరికలు



మహాముత్తారం: కండువా కప్పుతున్న పుట్ట శైలజ

మహాముత్తారం : మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నర్సింగాపూర్, బోర్లగూడెం, నల్లగుంటమీనాజీపేట గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ మేనిఫెస్టోను గడపగడపకు తిరుగుతూ వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మందల రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, అజ్మీరా ధరమ్‌సింగ్, మెండ వెంకటస్వామి, ముదురుకోళ్ల రవి, బాలాజీ నాయక్, మాదరి సమ్మయ్య, జంగపల్లి రాజయ్య తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన వారితో ప్రకాశ్‌రెడ్డి

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని భూపాలపల్లి డీసీసీ అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన పలువురు మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథనిలో గెలిచేది శ్రీధర్ బాబేనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, గందం లచ్చయ్య, పంగ బుచ్చయ్య, ఆత్కూరి భాస్కర్, కాల్వ రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీధర్‌బాబు

కాంగ్రెస్‌లో చేరిక

కాటారం : మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు బండం వసంతరెడ్డి, దోమల సమ్మయ్య బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంథనిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విధివిధానాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. మంథనిలో శ్రీధర్‌బాబు గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

మహదేవపూర్ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభ పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 11వ తేదీన మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు మాదిగ ఉప కులాలు తరలిరావాలని మంద కృష్ణ ఆదేశాల మేరకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి మంథని రవితేజ, ఎంఎస్పీ కన్వీనర్ దుర్గయ్య, నాయకులు నల్లబుగ్గ ధర్మయ్య, తారాచందు, వేమునూరి జక్కయ్య, చేకుర్తి శ్రీనివాస్, మోతె సమ్మయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి

భూపాలపల్లి రూరల్ : ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దోర్నాల రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈసందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గత 29 సంవత్సరాలుగా ఏబీసీడీల వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు.బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని తమ మేనిఫెస్టోలో రూపొందించిందని, అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలు గడుస్తున్న ఎస్సీ వర్గీకరణ పై జాప్యం చేస్తూనే వస్తుందన్నారు.వర్గీకరణ కోసం నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు జిల్లాలోని ప్రతి మాదిగ తరలి రావాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాజుల భిక్షపతిమాదిగ, నాయకులు అంతడుపుల సురేష్, మంద తిరుపతి, దోర్నాల భారత్, మంద కిరణ్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కరువు భత్యం విడుదల చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

వాజేడు : రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన కరువు భత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీఎస్‌ను ఎస్టీయూ(స్టేట్ టీచర్స్ యూనియన్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్, సతీష్ కుమార్ కోరారు. బుధవారం వారు మండల పరిధిలోని ధర్మవరం, వాజేడు, నాగారం, చీకుపల్లి, కేజీబీవీ విద్యాలయంలో సంఘ సభ్యత్వాల కోసం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. జీఓ317ను రద్దు చేసి వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రతీ బిల్లును మంజూరు చేసి విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోలం కృష్ణయ్య, గోవర్ధన్, నాగేశ్వర రావు, రామారావు ఉన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

మొగుళ్లపల్లి : పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని పిడిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎంతో మంది యువకులు ప్రాణత్యాగాలు చేసుకుంటే సోనియాగాంధీ కనికరించి ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కేసీఆర్ అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగించిన బీఆర్ఎస్‌ను తరిమికొట్టడానికి ప్రజలంతా ఏకమై నాయకులకు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి విషయాన్ని అమలు చేస్తుందన్నారు. అనంతరం పిడిసిల్ల, మొట్లపల్లి, గుండ్లకర్తి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ పోలునేని లింగారవు, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో గండ్ర సత్యనారాయణరావు

చర్య తీసుకోవాలి

మల్హర్ : ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని హత్య చేసేందుకు కత్తితో దాడిచేయించిన కాంగ్రెస్ పార్టీ హింస రాజకీయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. మండలంలోని తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు బుధవారం బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభాకర్‌రెడ్డి దాడి అంతా డ్రామా అని చూపించడానికి కాంగ్రెస్ పార్టీ మొదట ప్రయత్నించి విఫలమైందని తర్వాత దాడి చేసిన వ్యక్తి తమ వాడు కాదని చెప్పడానికి ఫేక్ ప్రచారాలకు దిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్‌రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, మండల నాయకులు వాల యాదగిరిరావు, బత్తుల తిరుపతి, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు బూడిద సదానందం, మండల యూత్ ప్రధాన కార్యదర్శి నారమల్ల నవీన్, మల్లేష్, బాలయ్య, సదానందం పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వైద్య పరీక్షలు నిర్వహించాలి



కేసముద్రం: లేబర్‌కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికుడితోపాటు, అతడి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం అన్నారు. బుధవారం మండలంలోని కల్వల గ్రామానికి వచ్చిన సీఎస్సీ జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్‌కు ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షుడు గట్టయ్య, శ్రీనివాస్, ముప్పరవి, స్వామి, భాషా, పెద్దరవి, నర్సయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు ఉద్యమిద్దాం

నెహ్రూసెంటర్/బయ్యారం: భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధన కోసం ఉద్యమిద్దామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. అమరవీరుల సంస్మరణ సభల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీరంగదాసు, మాధవన్న స్మారక స్థూపాల వద్ద న్యూడెమోక్రసీ జెండాలను బుధవారం ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న, ఎస్‌కె బాబన్న, గుజ్జు దేవేందర్, సామ పాపయ్య పాల్గొన్నారు.

దేశంలో ప్రజలపై సాగుతున్న దోపిడీ వ్యవస్థలను కూల్చినప్పుడే అమరులకు నిజమైన నివాళి అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. కార్యక్రమంలో పూనెం ప్రభాకర్, జగ్గన్న, వీరన్న, సూర్యం పాల్గొన్నారు.

కొమురం భీంకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

మహదేవపూర్ : మండల కేంద్రంలో కొమురం భీం వర్ధంతిని బుధవారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జల్, జంగిల్, జమీన్ నినాదంతో పోరాటం సాగించిన మహానీయుడు కొమురం భీం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చల ఎర్రయ్య, కార్యదర్శి సురేందర్, నాయకపోడ్ సేవ సంఘం అధ్యక్షుడు మల్లేష్, ఆదివాసి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గరుసింగ బాపు, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు మడే కుమార్ ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.